


నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక
22ND ANNIVERSARY


మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి


శనివారం 28-03-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 01 రూ॥ 6.00





# పార్టీని అధికారంలోకి తేలేరు.... వారికి పదవులు లేకపోతే ఓర్చుకోలేరు!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


## కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుల వింత ధోరణి!

- ఆదినుంచి అంతే.. పార్టీలో పెద్దలుగా పాతుకుపోయారంతే.
- అధికారం లేనప్పుడు పార్టీ పదవులన్నీ మాకే కావాలంటారు.
- అధికారం లోకి వస్తే ప్రభుత్వంలో మేమే ఉంటామంటారు.
- కొత్త వారు ఎదుగుతుంటే చూడలేరు.
- వారి వారసత్వాలకు దారులు వేస్తుంటారు.
- గత 50 ఏళ్లుగా పదవులను అనుభవిస్తూనే వున్నారు.
- గోడలు దుంకి పోయి మళ్ళీ చేరి పెత్తనం చేస్తున్న వాళ్ళున్నారు.
- పార్టీని బలోపేతం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మీద అబాండాలు వేస్తున్నారు.
- పార్టీకి తీరని అన్యాయం చేస్తున్నారు.
- 40 సంవత్సరాలు జీవన్ రెడ్డికి అన్ని అవకాశాలు ఇచ్చారు.
- రెండు సార్లు ఓడిపోయి కూడా పెత్తనం నాకే అన్నాడు.
- తన కూతురు రాజకీయం కోసం పార్టీని ఇబ్బంది పెట్టారు.
- కొత్త నాయకత్వం జగిత్యాలలో ఎదగకుండా చేశారు.
- ద్వితీయ శ్రేణులను చెప్పు చేతుల్లో పెట్టున్నాడు.
- ఇలా పార్టీ ప్రయోజనం కన్నా సొంత ప్రయోజనం పొందారు.
- పార్టీకి 40 ఏళ్ళు సేవ చేశానని గొప్పలు చెప్పుకున్నాడు.
- పార్టీ బుజ్జగించినా లెక్క చేయలేదు.
- పార్టీ లోనే వుండి సీఎం రేవంత్ రెడ్డి మీద పదే పదే ఆరోపణలు చేశారు.
- ఇంత కాలం రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన పార్టీ మీద అబాండాలు వేస్తున్నాడు.
- రాజీనామా చేసి గొప్ప పని చేసినట్లు చెప్పుకుంటున్నాడు.

**హైదరాబాద్, నేటిధాత్రి:**

కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎంత నష్టమో తాజాగా మాజీ మంత్రి జీవన్ రెడ్డిని చూస్తే అర్ధమౌతుంది. చెప్పులోని రాయి, చెవిలోని జోరిగ అన్నట్లు నిత్యం పార్టీని తూర్పార పట్టే వాళ్ల వళ్ల నష్టమే గాని, లాభం వుండదు. కేవలం సీనియర్లయినంత మాత్రాన అడిగిన పదవి ఇవ్వాలి. తమకే ప్రాదాన్యత పదే పదే దక్కాలని కోరుకోవడం కూడా సరైంది కాదు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చి, రేవంత్‌సర్కారు ఏర్పడిన నాటి నుంచి జగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నిత్యం ఏదో కుంపటి రగిల్చుతూనే వస్తున్నారు. అయినా సిఎం. రేవంత్ రెడ్డి ఉపేక్షిస్తూ పోతున్నారు. జీవన్‌రెడ్డి ఎన్ని విమర్శలు చేసినా సమాదానం చెప్పకుండా ఆయనపై వున్న గౌరవాన్ని నిలుకుంటూనే వున్నారు. ఆ మాత్రం కూడా అర్దం చేసుకోకుండా జీవన్‌రెడ్డి పదే పదే పార్టీని, ప్రభుత్వాన్ని తప్పు పడుతూ వస్తునే వున్నారు. నిజం చెప్పాలంటే జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌లోనే పుట్టిన నాయకుడు కాదు. కాంగ్రెస్‌లోనే రాజకీయం మొదలు పెట్టిన నాయకుడు కాదు. కాంగ్రెస్‌లో చేరిన తర్వాత ఆయన అన్యాయం జరిగింది ఏనాడు లేదు. ఇప్పటి వరకు ఆయన పార్టీ టికెట్ ఇవ్వకుండా వున్నది లేదు. గత ఎన్నికల్లో కూడా ఆయనకే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. సిఎం. రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో జగిత్యాలకు వెళ్లి స్వయంగా ప్రచారం నిర్వహించారు. జీవన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. జీవన్‌రెడ్డిని పొగడ్తలతో ముంచెత్తారు. అయినా జీవన్‌రెడ్డి గెలవలేవు. నిజంగా జీవన్‌రెడ్డి అంత బలవంతుడే అయితే వరసగా రెండు సార్లు ఓటమి పాలయ్యారు. 2018, 2023లోనూ ఓడిపోయారు. 2018లో ఓడిపోయినా మళ్లీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ ఆయనకే టికెట్ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలిపించారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓడిపోయినా, ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి ఆయనను గౌరవించింది. తర్వాత మళ్లీ ఎమ్మెల్యే ఎన్నికల్లోనూ ఎమ్మెల్సీగా వున్న జీవన్‌రెడ్డికే పార్టీ టికెట్ ఇచ్చింది. పార్టీ ఎంతో ప్రచారం చేసింది. నాయకులు, కార్యకర్తలు విసృతంగా ప్రచారం చేశారు. సాక్ష్యాత్తు సిఎం. రేవంత్‌రెడ్డి కూడా ప్రచారం నిర్వహించారు. ఇంత చేసినా జీవన్‌రెడ్డి ఓటమి పాలయ్యారు. ఇవే నాకు ఆఖరు ఎన్నికలు, మళ్లీ నేను ఎన్నికల్లో పోటీ చేయను అని కూడా జీవన్‌రెడ్డి సెంటి మెంటు ప్రయోగించారు. అయినా జగిత్యాల ప్రజలు కనికరించలేదు. జీవన్‌రెడ్డిని గెలిపించలేదు. తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్దుల విషయంలోనూ జీవన్‌రెడ్డినే ముందు సిఎం. రేవంత్ రెడ్డి సంప్రదించారు. తనకు వద్దని జీవన్‌రెడ్డి చెబితేనే ఆల్‌ఫోర్స్ అధినేతకు ఆ సీటు కేటాయించారు. ఇలా పార్టీ అనేక సార్లు, అనేక అవకాశాలు ఇచ్చింది. ఒక్క మాటలో చెప్పాలంటే జీవన్‌రెడ్డికి ఇచ్చినన్ని సార్లు అవకాశాలు సీనియర్ నేతల్లో ఏ ఒక్కరికీ దక్కలేదు. ఇప్పటి వరకు జీవన్‌రెడ్డికి పార్టీ 12 సార్లు బిఫామ్‌లు ఇచ్చింది. అందులో ఆరు సార్లు గెలిచారు. ఆరు సార్లు ఓడిపోయారు. అయినా పార్టీ ఆయనను గౌరవిస్తూనే వుంది. కాంగ్రెస్ పార్టీ గాలిలో గెలిచిన ప్రతీసారి జీవన్‌రెడ్డికి మంత్రి పదవి కూడా ఇస్తూ వచ్చారు. పైగా తెలంగాణ ఉద్యమం జోరుగా సాగుతున్న తరుణంలో జీవన్‌రెడ్డి తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేశారు. కేసిఆర్ కరీంనగర్‌లో రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లినప్పుడు కాంగ్రెస్ అభ్యర్ధిగా పార్లమెంటుకు పోటీ చేసి ఓడిపోయారు. నాడు వైఎస్ చెప్పినట్లు చేశాడు. తెలంగాణ వ్యతిరేక శక్తులతోనూ చేతులు కలిపారు. ఇప్పుడు నీతి సుద్దులు చెబుతున్నారు. తనకు అన్యాయం జరిగిందని మొత్తుకున్నారు. ఆఖరుకు పార్టీ కి చెందిన పెద్దలంతా కలిసి వచ్చి బుజ్జగించినా సరే వీరయోధుడులాగా ఆయన పార్టీకి రాజీనామా చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి తెలంగాణ వాదం లేదని నిరూపించాలని చూసిన జీవన్‌రెడ్డిని ఆనాడు తెలంగాణ సమాజమంతా చీ కొట్టింది. ఎంతో మంది కాంగ్రెస్ నాయకులు తెలంగాణ వాదానికి వ్యతిరేకంగా వెళ్లొద్దని సూచించింది. అయినా ఆయన ఆగలేదు. తెలంగాణ 2009 ప్రకటన వచ్చిన తర్వాత కూడా జీవన్‌రెడ్డి జై తెలంగాణ అన్న సందర్భాలు లేదు. మంత్రి పదవి వుంటే చాలు అనుకున్నారు. మంత్రి పదవిని త్యాగం చేసేందుకు కూడా ఇష్టపడలేదు. ఉమ్మడి కరీంనగర్ అంతా జై తెలంగాణ నినదిస్తుంటే కళ్లుండి చూడలేదు. చెవులుండి వినలేదు. తెలంగాణ ఉద్యమానికి సహకరించలేదు. ఆనాడు సీమాంద్రులంతా ఒక్కతాటి మీదకు వచ్చి, సమైక్య వాదం వినిపిస్తుంటే కూడా వారిని వారించలేదు. జై తెలంగాణ అని గొంతు సవరించుకోలేదు. నాడైనా, నేడైనా సరే ఆయన పదవి కోసమే రాజకీయాలు ఆది నుంచి చేస్తూనే వున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేసి గెలిచిన జీవన్‌రెడ్డి కొద్ది రోజులకే ఎన్టీఆర్‌కు వెన్ను పోటు పొడిచారు. నాడు నాదేండ్ల వర్గంలో చేరి మంత్రి పదవి తీసుకున్నారు. 1985 ఎన్నికల్లో ఓటమిని మూటగట్టుకున్నారు. తర్వాత దిక్కులేక కాంగ్రెస్‌లో చేరారు. నాటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఆయనను నెత్తిన పెట్టుకుంటూనే వస్తోంది. ఆనాడు రెండే పార్టీలు. కాంగ్రెస్‌ను కాదని తెలుగుదేశం పార్టీలోకి వెళ్లేలేకు వున్నారేగాని, మరో పార్టీ వుంటే ఏనాడో ఆయన పార్టీమారేవారేమో! ప్రతిపక్షంలో వున్నా, పాలకపక్షంలో వున్నా ఆయనకు పదవి మాత్రం కావాలి. నలభై ఏళ్లుగా ఆయన జగిత్యాలను తన అడ్డాగా చేసుకొని, ఇతర నాయకులకు ఎదకుండా చేసుకున్నారు. వ్యతిరేకంగా ఎవరూ ఎదగకుండా చేశారు. తన చెప్పుచేతుల్లో వున్న నాయకులకు చిన్న చిన్న పదువులు ఎర వేసి, వారికి తానే రక్ష అనేలా రాజకీయం చేశారు. జగిత్యాలలో గత ఎన్నికల్లో జీవన్‌రెడ్డికి పోటీగా ఎవరూ కాంగ్రెస్‌లో ధరఖాస్తు చేసుకోలేదంటే పార్టీని ఆయన ఎంత బలహీనంగా మార్చారో అర్దం చేసుకోవచ్చు. నల్లగొండ జిల్లాలోనే బలమైన నాయకులైన కోమటిరెడ్డి కుటుంబాలకు వ్యతిరేకంగా కూడా నాయకులు తమకు అవకాశం కల్పించాలని పార్టీకి ధరఖాస్తులు చేసుకున్నారు. కాని జీవన్‌రెడ్డికి వ్యతిరేకంగా ఎవరూ ధరఖాస్తు చేసుకోలేదు. అంతగా పార్టీని తన చెప్పుచేతుల్లో పెట్టుకొని కూడా ఈ మధ్య గాయ్‌గాయ్ చేయడం మొదలు పెట్టారు. తన సీటునే తాను గెల్చుకోలేకపోయిన జీవన్‌రెడ్డి పార్టీకి నేనే దిక్కు అనేంత స్థాయి మాటలు మాట్లాడడం విడ్డూరం. కేవలం తన కూతురు రాజకీయం కోసం పార్టీని కబ్జా చేసినంతగా మాట్లాడడం కూడా సరైంది కాదు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పార్టీలో కి రావడం ఆయన సుతారం ఇష్టం లేదు. రెండుసార్లు వరుసగా సంజయ్ చేతిలో ఓడిపోయిన జీవన్‌రెడ్డి స్వచ్ఛందంగా తప్పుకోవాల్సిన వయసు. కాని ఇంకా నేనే వుంటాను. నేనే మోనార్క్‌ని అన్నట్లు మాట్లాడి, ప్రభుత్వంపై లేనిపోని నిందలు వేస్తుంటే ఏ పార్టీ అయినా ఎందుకు ఊరుకుంటుంది. పైగా సిఎం. రేవంత్‌రెడ్డి ఎంత కష్టపడితే పార్టీ అదికారంలోకి వచ్చిందో అందరికీ తెలుసు. జీవన్‌రెడ్డికి కూడా తెలుసు. తెలంగాణ ఇచ్చినా పదేళ్లపాటు అదికారంలోకి రాకుండా నానాటికీ తీసికట్టులా మారుతున్న పార్టీని గట్టెక్కించిన నాయకుడు సిఎం. రేవంత్‌రెడ్డి. తన సర్వశక్తులు ఒడ్డి, పార్టీని బలోపేతం చేసి, అప్పటి పాలకులను ఎదిరించి అనేక పోరాటాలు చేశారు. జైలు జీవితం అనుభవించారు. మూడేళ్లపాటు సిఎం. రేవంత్‌రెడ్డి పడని కష్టం లేదు. పడని ఇబ్బంది లేదు. పార్టీ బలోపేతానికి కాలుకు బలపం కట్టుకొని తి రిగినట్టు తిరిగారు. ప్రజల్లో నమ్మకం కలిగించారు. కాంగ్రెస్ పార్టీకి ఆదరణ తీసుకొచ్చారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీకి కృతజ్ఞత చూపించే బాధ్యత మన తెలంగాణది అని సెంటిమెంటు రగిలించారు. ఇలా అన్ని అనువైన అవకాశాలను అందిపుచ్చుకొని జనం మెప్పు సాధించి కాంగ్రెస్‌పార్టీని అదికారంలోకి తెచ్చారు. ప్రజా వ్యతిరేకత లేకుండా, రాకుండా చూసుకుంటూ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. అలాంటి పాలనపై, సిఎం. రేవంత్‌రెడ్డిని నిత్యం విమర్శలకు గురిచేస్తూ వుండడం జీవన్‌రెడ్డి చేసిన అతి పెద్ద తప్పు. పార్టీని గట్టెక్కించలేని నాయకత్వం జీవన్‌రెడ్డిది. తనకు తాను కూడా గెలవలేని పరిస్దితి వుంది. అయినా నలభై ఏళ్లపాటు సుధీర్ఘ క్రియాశీల రాజకీయాలు చేసినా ఇంకా ఆయనకు రాజకీయం మోజు తగ్గలేదు. పదవుల మీద ఆశ చావలేదు. అలాంటి వారిని ప్రజలు , పార్టీ ఎంత కాలం భరిస్తుంది. పొగ పె ట్టుకున్నాడో, పెగ పెడుతున్నారని అనుకున్నాడో మొత్తానికి జీవన్‌రెడ్డి జారుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి పెద్ద తలనొప్పి తగ్గించారు.



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం


మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి®

నిష్పక్షపాత వార్తల నిజరూపం

తెలుగు వార్త పత్రిక



శనివారం 28-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 01 రూ॥ 6.00


22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

## నేటిధాత్రి®

నిష్పక్షపాత వార్తల నిజరూపం

22ND ANNIVERSARY

# 22వ వసంతపు తోరణం

**చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"**

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"22 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ

**కట్టా శివ సుబ్రహ్మణ్యం**

సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా

8520007444

22ND ANNIVERSARY

**వసంతాల అక్షరోద్యమం**



మీ

**కట్టా రాఘవేందర్ రావ్**

సీఈఓ నేటిధాత్రి దినపత్రిక

9908658888, 8297779999

**Corporate Office Address :**

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03

Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034



నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



శనివారం 28-03-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 01 రూ॥ 6.00
















చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888







# గనులశాఖ మంత్రిగా కిషన్‌రెడ్డి

# గుర్తుండిపోయే సేవలు

- విద్యార్థి దశనుంచే చురుగ్గా రాజకీయాల్లో...
- బీజేవైఎంలో కీలక పదవుల నిర్వహణ
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం
- మూడుసార్లు అసెంబ్లీకి, రెండుసార్లు పార్లమెంట్‌కు ఎన్నిక
- మైనింగ్ రంగంలో కృత్రిమేధను ప్రవేశపెట్టాలన్న లక్ష్యం



- సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధిలో కీలకపాత్ర
- నియోజకవర్గంలో ఆర్‌ఓఆర్‌ల నిర్మాణాలు
- రీజినల్ రింగ్‌రోడ్డు మంజూరులో కీలక పాత్ర
- నిశ్శబ్దంగా సమర్థ సేవలందిస్తున్న కిషన్‌రెడ్డి





హైదరాబాద్, నేటిధాత్రి:
గంగాపురం కిషన్‌రెడ్డి ప్రస్తుతం కేంద్ర బొగ్గు (25వ మంత్రి) మరియు గనులశాఖ (45వ మం త్రి) మంత్రిగా కొనసాగుతున్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన భారతీయ జనతాపార్టీకి చెందిన తెలంగాణ రాష్ట్ర కీలక నేత. గతంలో ఆయన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రిగా (2021-24) మధ్యకాలంలో పనిచేశారు. అదేవిధంగా 2019-21 మధ్యకాలంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా సేవలందించారు. గతంలో ఆయన అంబర్‌పేట్ నుంచి బీజేపీ తరపున ఎమ్మెల్యేగా మూడుసార్లు ఎన్నికయ్యారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు.

రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్‌లో 1960, జూన్ 15న జన్మించారు. తండ్రిపేరు స్వామిరెడ్డి, తల్లి ఆండాళ్లమ్మ. కిషన్‌రెడ్డి, కావ్యారెడ్డిని వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమా ర్తె వున్నారు. సీఐటీడీ నుంచి డిప్లొమా ఇన్ టూల్ డిజైన్ కోర్సును పూర్తిచేశారు.

విద్యార్థి దశ అంటే 1977 నుంచే రాజకీయాల్లో చురుగ్గా పాల్గనేవారు. 1980లో భారతీయ జనతాపార్టీ ఆవిర్భావం నుంచి పూర్తిస్థాయి సభ్యుడిగా కొనసాగుతూ నేడు కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారు. 1982 నుంచి 2001 వరకు భారతీయ జనతాపార్టీ యువమోర్చా (బీజేవైఎం)లో వివిధ పదవులు నిర్వహించారు. 2001-02 సంవత్సరంలో ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ కోశాధికారిగా, అధికార ప్రతినిధిగా, రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యాలయ ఇన్‌చార్జ్‌గా పనిచేశారు. 2002నుంచి 2005 వరకు బీజేవైఎం జాతీయ అధ్యక్షుడిగా కొనసాగారు. 2004లో హిమయత్‌నగర్ నుంచి, 2009, 2014 సంవత్సరాల్లో అంబర్‌పేట స్థానం నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. 2010-14 మధ్యలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కూడా బీజేపీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో విజయం సాధించారు. 2012జనవరి 19న ఆయన తెలంగాణ పోరు యాత్ర పేరుతో 3500 కిలోమీటర్ల దూరం పాదయాత్ర నిర్వహించారు. మొత్తం 986 గ్రామాలు, 88 అసెంబ్లీ నియోజకవరాల్లో ఆయన పాదయాత్ర కొన సాగింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా ఆయన ఈ పోరుయాత్ర జరిపారు. ఈయాత్రను నితిన్ గడ్కరీ ప్రారంభించడం గమనార్హం.

ప్రస్తుతం కేంద్ర బగ్గు మరియు గనుల మంత్రిగా పనిచేస్తున్న ఆయన కొన్ని కీలక అడుగులు ముందుకేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకంగా మారిన లీథియం గనుల వేలాన్ని పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇక మైనింగ్ రంగంలో డ్రోన్లు, కృ త్రిమ మేధను విరివిగా ఉపయోగించాలని రాష్ట్రాలను కోరారు. దేశీయంగా బగ్గు ఉత్పత్తిని పెంచి, విదేశీ దిగుమతులపై ఆధారపడకుండా శక్తి వనరుల విషయంలో స్వయం సమృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నారు. కేంద్ర మంత్రిగా వుంటూనే సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునీకరణ, బీబీనగర్‌లోని ఎయిమ్స్ అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించారు.

కేంద్రమంత్రిగా, సికింద్రాబాద్ ఎంపీగా ఆయన కొన్ని కీలక పనులు చేపట్టారు. రూ.700 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు చేపట్టారు. ఇక్కడ విమానాశ్రయంలో వుండే సదుపాయాలను కల్పిస్తారు. ట్రాఫిక్ సమస్యలు తగ్గించేందుకు నియోజకవర్గంలో చీరాలగడ్డ, ఇతర రైల్వే ఒవర్ బ్రిడ్జ్ (ఆర్‌ఓఆర్)లు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నారు. తెలంగాణకు మకుటంలా భావించే రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణానికి కేంద్రం నుంచి అనుమతి సాధించడంలో కీలకపాత్ర పోషించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకింద జంట నగ రాల్లోని చెరువుల ఆధునీకరణకు కృషిచేస్తున్నారు.

'ప్రసాద్' పథకం కింద తెలంగాణలో రామప్పదేవాలయం, భద్రాచలం వంటి పుణ్యక్షేత్రాల అభి వృద్ధికి నిధులు కేటాయించారు. రామప్పకు 'యునెస్కో' గుర్తింపు రావడంలో ఆయన కృషి ఎం తో వుంది. ప్రస్తుతం గనులశాఖ మంత్రిగా లీథియం ఖనిజాన్ని వెలికి తీయడానికి అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. ఈ ఖనిజం సమృద్ధిగా లభిస్తే విద్యుత్ వాహన రంగంలో దేశం స్వయం సమృద్ధి సాధించగలదు. మైనింగ్, బొగ్గు రంగంలో కొత్త ఆవిష్కరణలు చేసే స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నారు. ఇందుకోసం వాటికి పెద్ద ఎత్తున గ్రాంట్ల రూపంలో సహాయం అందిస్తున్నారు. బొగ్గుగనుల వేలం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెంచడమే కాకుండా, వేలాదిమందికి ఉద్యోగాలు లభించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో పౌర మౌలిక సదుపాయాల కల్పన, హైదరాబాద్ ఐటీ రంగ అభివృద్ధికి కేంద్రం తరపున కిషన్‌రెడ్డి అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఎలివేటెడ్ కారిడార్లనిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే భూపరిహారం నిధులను (సుమారు రూ.303.62కోట్లు) నేరుగా కంటోన్మెంట్ బోర్డు (ఎస్‌సీబీ) పౌర పనులకే ఉపయోగించుకునేలా కిషన్‌రెడ్డి కేంద్ర రక్షణశాఖ నుంచి అనుమతి ఇప్పించారు. ఈ నిధుల్లో రూ.128 కోట్లతో భూగర్భ మురుగునీటి వ్యవస్థ ను, అలాగే పాట్నీ, రసూల్‌పుర వద్ద తుపాను నీటి కాల్వలను నిర్మిస్తున్నారు. కంటోన్మెంట్ పరిధిలో అంతర్గత రోడ్డు పునరుద్ధరణ, కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రక్రి యపై కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనివల్ల పౌర సదుపాయాలు మరింత మెరుగు కాగలవు. ప్రాథమిక వసతులకోసం అదనంగా రూ.18కోట్ల ప్రత్యేక నిధుల ప్రతిపాదన ప్రస్తుతం కేంద్ర రక్షణశాఖ పరిశీలనలో వుంది.

ఐటీ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దేందుకు మల్లేపల్లిలో రూ.10 కోట్ల వ్యయంతో మోడల్ ఐటీఐ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. 'వికసిత భారత్ ఎంటర్‌ప్రెన్యూర్స్ నెట్‌వర్క్' ద్వారా గ్రామీణ మరియు పట్టణ యువత ఐటీ స్టార్టప్‌లు ప్రారంభించేలా శిక్షణ మరియు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. హైదరాబాద్‌లోని 'సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా' (ఎస్‌టీపీఐ) ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.1.45లక్షల కోట్ల ఎగుమతులను సాధించడంలో కేంద్రం అందించిన రాయితీలు, మౌలిక సదుపాయాలు దోహదపడ్డాయి. ఐటీ పరి శ్రమ కేవలం కోడింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా కృత్రిమ మేధ (ఏఐ), ప్రొడక్ట్ ఇన్నోవేషన్‌లో ప్రపంచ నాయకత్వం వహించాలని ఐటీ సంస్థలను కిషన్‌రెడ్డి కోరారు. హైదరాబాద్ నుంచి ప్రారంభమయ్యే మూడు హైస్పీడ్ కారిడార్లు-పూణె, బెంగళూరు, చెన్నై-ఐటీ మరియు ఫార్మా రంగాలకు ఊతమిస్తాయని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి







22ND ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

Scan QR to hear and read this news in our Netidhatri

శనివారం 28-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 01 రూ॥ 6.00












చీఫ్ ఎడిటర్


కట్టా రాఘవేందర్ రావ్


9063524136, 9908658888


# Kishan Reddy's Memorable Service as Minister for Mines



- Active in politics since his student days...
- Held key positions within the BJYM
- Experience serving as the State Party President for both undivided Andhra Pradesh and Telangana



- Elected to the Legislative Assembly three times and to Parliament twice
- Aims to introduce Artificial Intelligence (AI) into the mining sector
- Played a pivotal role in the development of Secunderabad railway station and AIIMS facilities in Bibinagar
- Spearheaded the construction of RoBs (Road Over Bridges) within his constituency
- Instrumental in securing the sanction for the Regional Ring Road
- Kishan Reddy: Delivering effective service with quiet dedication

Hyderabad, Netidhathri :

Gangapuram Kishan Reddy currently serves as the Union Minister for Coal (the 25th Minister to hold this portfolio) and Mines (the 45th Minister). Representing the Secunderabad Parliamentary constituency in the Lok Sabha, he is a prominent leader of the Bharatiya Janata Party (BJP) in Telangana. Previously, he served as the Union Minister for Tourism, Culture, and Development of the North Eastern Region from 2021 to 2024. Similarly, he served as the Union Minister of State for Home Affairs from 2019 to 2021. Prior to his parliamentary career, he was elected as a Member of the Legislative Assembly (MLA) from the Amberpet constituency on a BJP ticket on three occasions. He also served as the President of the Telangana BJP.

He was born on June 15, 1960, in Timmapur, Ranga Reddy district. His father's name is Swamy Reddy, and his mother's name is Andallamma. Kishan Reddy is married to Kavya Reddy; the couple has one son and one daughter. He completed a Diploma in Tool Design course from CITD. He has been actively involved in politics since his student days, beginning in 1977. Since the inception of the Bharatiya Janata Party (BJP) in 1980, he has served as a full-time member, eventually rising to the rank of a Union Minister today. From 1982 to 2001, he held various positions within the Bharatiya Janata Party Yuva Morcha (BJYM). During the years 2001–02, he served as the Treasurer, Official Spokesperson, and In-charge of the State BJP Headquarters for Andhra Pradesh. From 2002 to 2005, he served as the National President of the BJYM. He represented the Himayatnagar constituency in the Legislative Assembly in 2004, and the Amberpet constituency in 2009 and 2014. Between 2010 and 2014, he was unanimously elected as the President of the BJP for the united state of Andhra Pradesh, and subsequently, following the formation of Telangana state, he was again elected as the BJP President. In the 2019 and 2024 Lok Sabha elections, he achieved victory with a massive majority from the Secunderabad constituency. On January 19, 2012, he undertook a Padayatra (foot march) spanning 3,500 kilometers, titled the "Telangana Poru Yatra." His foot march traversed a total of 986 villages and 88 Assembly constituencies. He undertook this struggle-march with the specific objective of achieving the formation of a separate Telangana state. It is noteworthy that this march was flagged off by Nitin Gadkari.

Currently serving as the Union Minister for Coal and Mines, he is taking several pivotal steps forward. He is implementing measures to ensure the transparent auction of lithium mines—a resource that has become critically important to the nation's economy. Furthermore, he urged the states to extensively utilize drones and artificial intelligence within the mining sector. He is striving to achieve self-reliance in energy resources by boosting domestic coal production and reducing dependence on foreign imports. While serving as a Union Minister, he focused special attention on the modernization of the Secunderabad Railway Station and the development projects for AIIMS in Bibinagar.

In his dual capacity as a Union Minister and the Member of Parliament for Secunderabad, he undertook several key initiatives. Development works for the Secunderabad Railway Station were initiated with an outlay of ₹ 700 crore; upon completion, the station is set to feature amenities comparable to those found in airports. To alleviate traffic congestion within his constituency, funds have been sanctioned for the construction of railway overbridges (ROBs)—such as the one at Chiralagadda—and various underpasses. He played a pivotal role in securing approval from the Central Government for the construction of the Regional Ring Road (RRR), a project regarded as a crowning jewel for the state of Telangana. Additionally, he is actively working towards the modernization of lakes and water bodies across the twin cities under various Central Government schemes.

Under the 'PRASAD' scheme, funds were allocated for the development of pilgrimage sites in Telangana, such as the Ramappa Temple and Bhadrachalam. His efforts were instrumental in securing UNESCO recognition for the Ramappa Temple. Currently, in his capacity as the Minister for Mines, he is providing the necessary impetus for the extraction of lithium. If this mineral is found in abundance, the nation can achieve self-reliance in the electric vehicle sector. He is also actively encouraging start-ups that are pioneering new innovations within the mining and coal sectors. To this end, substantial assistance is being provided to them in the form of grants. Plans are being formulated not only to boost state government revenues through the auction of coal mines but also to generate employment opportunities for thousands of people.

On behalf of the Central Government, Kishan Reddy has initiated numerous projects aimed at developing civic infrastructure within the Secunderabad Cantonment area and fostering the growth of Hyderabad's IT sector. Kishan Reddy successfully secured approval from the Union Ministry of Defence, allowing the land compensation funds provided by the State Government for the construction of elevated corridors (amounting to approximately ₹ 303.62 crores) to be utilized directly by the Cantonment Board (SCB) for civic works. From these funds, ₹ 128 crores are currently being utilized to construct an underground drainage system, as well as stormwater drains at Patny and Rasoolpura. The Central Government has issued a notification regarding the renovation of internal roads within the Cantonment limits and the process of integrating the Cantonment area into the GHMC. This initiative is expected to lead to further improvements in civic amenities. A proposal for an additional special allocation of ₹ 18 crores for basic infrastructure development is currently under review by the Union Ministry of Defence.

A Model ITI (Industrial Training Institute) center has been established in Mallepally at a cost of ₹ 10 crore to train the youth in alignment with the requirements of the IT industry. Through the 'Vikasit Bharat Entrepreneurs Network,' training and financial assistance are being provided to encourage both rural and urban youth to launch IT startups. The incentives and infrastructure facilities provided by the Central Government played a pivotal role in achieving export revenues of approximately ₹ 1.45 lakh crore during the last financial year through the 'Software Technology Parks of India' (STPI) in Hyderabad. Kishan Reddy urged IT companies to aim for global leadership in Artificial Intelligence (AI) and product innovation, ensuring that the IT industry is not confined solely to coding. Kishan Reddy further stated that the three high-speed corridors originating from Hyderabad—connecting to Pune, Bengaluru, and Chennai—would provide a significant boost to the IT and Pharma sectors.



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



శనివారం 28-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 01 రూ॥ 6.00

## అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం

- బాలరాముడిపై సూర్యకిరణాలతో తిలకం
- తిలకించి, పులకించిన భక్తజనం





అయోధ్య, నేటిధాత్రి:

శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా అయోధ్యలోని భవ్య రామమందిరంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. శుక్రవారం మధ్యాహ్నం సరిగ్గా 12:00 గంటలకు అభిజిత్ ముహూర్తంలో బాలరాముడి నుదుటిపై సూర్య కిరణాలు తిలకంలా మెరిసిపోయాయి. సైన్స్, ఆధ్యాత్మికత కలబోతగా జరిగిన ఈ 'సూర్య తిలకం' వేడుకను చూసి లక్షలాది మంది భక్తులు పులకించి పోయారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ సూర్య తిలక వేడుకను నిర్వహించారు. మధ్యాహ్నం 12:00 గంటలకు ప్రారంభమై సుమారు కొన్ని నిమిషాల పాటు ఈ కాంతి తిలకం రామ్ లల్లాను ప్రకాశింపజేసింది. ఐఐటీ రూర్కీ శాస్త్రవేత్తల నేతృత్వంలో రూపొందించిన ఆటో మెకానికల్ సిస్టమ్ ద్వారా సూర్య కిరణాలు నేరుగా విగ్రహంపై పడేలా ప్లాన్ చేశారు. ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించేందుకు దేశ విదేశాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంతో పాటు అయోధ్య అంతటా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా భక్తులు ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించారు. సూర్య కిరణం రామ్ లల్లా నుదుటిపై పడగానే భక్తులు 'జై శ్రీరామ్' అంటూ చేసిన నినాదాలతో అయోధ్య నగరం మారుమోగిపోయింది. సూర్యవంశీయుడైన శ్రీరాముడికి సూర్యభగవానుడే స్వయంగా తిలకం దిద్దినట్లుగా ఉన్న ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ అద్భుతం భక్తులకు కనువిందు చేయడమే కాకుండా భారతీయ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ప్రతీకగా నిలిచింది.

## తిరుమలలో సీతారాములకు స్నపన తిరుమంజనం

తిరుమల, నేటిధాత్రి:

శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తిరుమలలోని శ్రీ సీతా లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్ర స్వామి ఉత్సవమూర్తులకు, స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలోని ప్రత్యేక వేదికపై ఉత్సవ మూర్తులకు కన్నుల పండుగగా స్నపన తిరుమంజనం జరిగింది. తిరుమల పెద్ద జీయర్ స్వామి, టీటీడీ ఈవో రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్య చౌదరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







- మిథిలా మండపంలో కన్నుల పడువగా కళ్యాణోత్సవం
- పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎం దంపతులు
- రామనామంతో మార్మోగిన భద్రాద్రి..భారీగా హాజరైన ప్రజలు



# కమనీయం.. సీతారామ కళ్యాణం

భద్రాచలం, నేటిధాత్రి:

శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కన్నులపండువగా కొనసాగింది. వేదపండితుల మంత్రోచ్చారణలతో రఘురాముడి కళ్యాణం రమణీయంగా సాగింది. రాములవారిని, సీతమ్మను మిథిలా మండపంలో వేంచేసి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో భద్రాచలం వీధులు రామనామ స్మరణతో మార్మోగాయి. తెలంగాణ ప్రభుత్వం తరపున స్వామి వారికి సీఎం రేవంత్‌రెడ్డి, గీత దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కళ్యాణోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవంఅంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా స్టేడియంలోని మండపంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీసీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్వామివారి కళ్యాణ ఘట్టం మొదలైంది. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యల శిరస్సుపై ఆలయ అర్చకులు జీలకర్ర, బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భద్రాద్రిలో జరుగుతున్న సీతారామయ్య కళ్యాణాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీరాముని భక్తులు భారీగా





### ●పలవురు మంత్రులు, ప్రముఖుల రాక

తరలివచ్చారు. శ్రీరామ నామస్మరణతో మిథిలా స్టేడియం ప్రాంగణం మార్మోగింది. సీతారాముల కళ్యాణం సందర్భంగా మిథిలా స్టేడియంతో పాటు రామయ్య దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు భారీగా తరలిరావడంతో.. వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. లక్షల మంది భక్తులు ఆలయానికి చేరుకుని పెళ్లి వేడుకను కనులవిందుగా తిలకించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగలేటి సహా పలువురు ప్రముఖులు వేడుకలో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి కుటుంబసమేతంగా సారపాక హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అనంతరం రోడ్డుమార్గాన భద్రాద్రి రాములవారి ఆలయం వద్దకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామిఅమ్మవార్ల వివాహ మహోత్సవానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఉదయం 11:35 నుంచి మధ్యాహ్నం 12:25 వరకు మిథిలా స్టేడియంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం సారపాక హెలిప్యాడ్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరారు.









# ఇక తెలంగాణ ఇంటి పార్టీ

## ఏప్రిల్ 25న రాజకీయ పార్టీ ప్రకటిస్తాం

నిజామాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ జాగృతి సంస్థను రాజకీయ పార్టీగా మారుస్తున్నట్లు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఏప్రిల్ 25న మేడ్చల్ జిల్లా మునీరాబాద్ వేదికగా పార్టీ జెండా, అజెండా, రాజకీయ దిశను అధికారికంగా ప్రకటిస్తామని వెల్లడించారు. శుక్రవారం నిజామాబాద్ ఖిల్లా రాంమందిర్‌లో సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న అనంతరం, స్థానిక తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పార్టీల పని తీరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల కోసం పోరాడే కొత్త రాజకీయ వేదిక అవసరమైందని ఆమె స్పష్టం చేశారు.

### "సర్వోదయ తెలంగాణే మా లక్ష్యం"

కొత్త పార్టీ లక్ష్యం "సర్వోదయ తెలంగాణ" అని కవిత పేర్కొన్నారు. కులాలు, మతాలు, వర్గాలు అనే విభజనలకతీతంగా ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావడమే తమ రాజకీయ లక్ష్యం అని చెప్పారు. "తెలంగాణలో సర్వ జనులకు కొత్త వెలుగులు రావాలి. అందుకే సర్వోదయ తెలంగాణ కావాలి" అని కవిత పేర్కొన్నారు.

### ఏప్రిల్ 25న మునీరాబాద్‌లో ఆవిర్భావ సభ

మేడ్చల్‌లోని మునీరాబాద్‌లో ఏప్రిల్ 25 ఉదయం పార్టీ ఆవిర్భావ సభను నిర్వహించనున్నట్లు కవిత తెలిపారు. ఈ సభలో పార్టీ జెండా, అజెండా, సిద్ధాంత దిశ, సామాజిక-రాజకీయ రూపురేఖలు ప్రకటిస్తామని చెప్పారు. అలాగే, పార్టీ ఆవిర్భావానికి ముందు మేధావులు, సామాజిక వర్గాలు, యువత, మహిళలు, రైతులు, కార్మికులు, ఉద్యమకారులతో విస్తృత చర్చలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

### "ఇది తెలంగాణ ఇంటి పార్టీ"

కొత్త పార్టీని లిలి"తెలంగాణ ఇంటి పార్టీ"లిలిగా అభివర్ణించిన కవిత, "మా ఫోకస్ మొత్తం తెలంగాణ కోసమే. మేము ఎవరికీ బీ టీమ్ కాదు. తెలంగాణలో మాదే నంబర్ వన్ పార్టీ అవుతుంది" అని ధీమా వ్యక్తం చేశారు. అనుభవజ్ఞులు, ఉద్యమకారులు, యువత మేళవింపుతో పార్టీని నిర్మిస్తామని, తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమకారుల అనుభవాన్ని రాష్ట్రాభివృద్ధి కోసం వినియోగిస్తామని తెలిపారు.

### ప్రజా సమస్యలే కొత్త పార్టీకి ప్రేరణ

తెలంగాణలో ప్రజలు ఇంకా నీళ్లు, నిధులు, నియామకాలు, రైతు సమస్యలు, మహిళల భద్రత, పిల్లల రక్షణ, కార్మికుల సమస్యలు వంటి ప్రాథమిక అంశాల కోసం పోరాడాల్సిన పరిస్థితి ఉందని కవిత విమర్శించారు. ఇటీవలి ఘటనలను ప్రస్తావిస్తూ, బస్సు ప్రమాదాలు, రైతులకు మద్దతు ధర లేకపోవడం, సామాన్య ప్రజల భద్రతా సమస్యలు ప్రభుత్వ వైఫల్యాన్ని చూపిస్తున్నాయని అన్నారు. "ప్రతి రోజు బాధపడుతున్న ప్రజల తరఫున పోరాడేందుకు కొత్త రాజకీయ పార్టీ అవసరం ఉంది" అని ఆమె స్పష్టం చేశారు.

### రైతులు, మహిళలు, యువతకు ప్రాధాన్యం

కొత్త పార్టీ అజెండాలో రైతులు, మహిళలు, యువత, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, కార్మికులు, వికలాంగులు కీలక స్థానంలో ఉంటారని కవిత తెలిపారు. జాగృతి తరఫున గతంలో రైతు కుటుంబాలకు పెన్షన్లు, మహిళా సాధికారత కార్యక్రమాలు, సామాజిక న్యాయం అంశాలపై పనిచేశామని గుర్తు చేశారు.

### ఆమె ప్రస్తావించిన ముఖ్య అంశాలు:

మక్క రైతులకు మద్దతు ధర ,యువతకు ఉద్యోగాలు ,మహిళల భద్రత ,బీసీ బిల్లు ఎస్సీ, ఎస్టీ నిధుల రక్షణ, మైనార్టీల అభివృద్ధి ,కార్మికుల హక్కులు , వికలాంగులకు రిజర్వేషన్లు "ఆడబిడ్డగా నేను పెట్టే పార్టీకి ఆడబిడ్డల ఆశీర్వాదం కావాలి" కొత్త పార్టీ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకం అని కవిత పేర్కొన్నారు.

### "మగవాళ్లు నడిపే పార్టీలను చూశాం.

ఆడబిడ్డగా నేను పెట్టబోయే పార్టీకి ఆడబిడ్డల ఆశీర్వాదం కావాలి" అని ఆమె అన్నారు. ప్రతి ఊరు నుంచి మహిళలు పార్టీ ఆవిర్భావ సభకు భారీగా తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు.

### యువత, మేధావులకు పిలుపు

యువత ఇప్పటికీ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తోందని, వారి ఆవేదనకు రాజకీయ పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని కవిత పేర్కొన్నారు. పార్టీ అజెండా రూపకల్పన కోసం ఇప్పటికే 50 కమిటీలు ఏర్పాటు చేశామని, ఇంకా మేధావులతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. "మా అజెండా మొత్తం కూడా ప్రాక్టికల్‌గా, ప్రజల ఆమోదం పొందేలా ఉంటుంది" అని స్పష్టం చేశారు.

### "రాజకీయాలకు ఈగో ఉండకూడదు"

రాజకీయాల్లో వ్యక్తిగత అహంకారం కాకుండా ప్రజా ప్రయోజనం ప్రధానంగా ఉండాలని కవిత పేర్కొన్నారు. "నన్ను గతంలో విమర్శించిన వాళ్లైనా సరే తెలంగాణ సోయి ఉంటే మాతో కలిసి రండి" అని ఆమె ఆహ్వానించారు. తెలంగాణ కోసం పనిచేయాలనే ఆలోచన ఉన్న వారందరికీ తమ పార్టీ వేదికగా నిలుస్తుందని చెప్పారు.

### బీఆర్ఎస్‌పై, కాంగ్రెస్‌పై విమర్శలు

తెలంగాణలో గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన, ప్రస్తుత కాంగ్రెస్ పాలన రెండింటిపైనా కవిత విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ పార్టీ తనను సస్పెండ్ చేసినప్పటికీ, ప్రజల్లోనే ఉండి వారి కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నానని పేర్కొన్నారు. ప్రస్తుత అధికార పక్షం ప్రజల సమస్యలను విస్మరిస్తోందని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విమర్శలు చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత తప్పించుకునే రాజకీయాలు సాగుతున్నాయని ఆరోపించారు.

### "నేను ఢిల్లీలో లాబీయింగ్ చేస్తా... గల్లీలో కష్టపడతా"

తన రాజకీయ శైలి గురించి మాట్లాడిన కవిత, తాను పట్టుదలతో పనిచేసే నాయకురాలని చెప్పారు. "ఏదైనా పని పట్టుకుంటే ఫలితం వచ్చే వరకు వదిలిపెట్టను. నేను ఢిల్లీలో లాబీయింగ్ చేయగలను. అవసరమైతే గల్లీలో కష్టపడగలను" అని అన్నారు.

### ఎక్కడి నుంచి పోటీ? తరువాత నిర్ణయం

కొత్త పార్టీ ప్రకటించిన తర్వాత తాను ఎక్కడి నుంచి ఎన్నికల్లో పోటీ చేయాలనే విషయంపై నిర్ణయం తీసుకుంటానని కవిత తెలిపారు. అయితే,తమ పార్టీ ప్రధాన దృష్టి వ్యక్తిగత పదవులు కాదు -తెలంగాణ భవిష్యత్ అని స్పష్టం చేశారు.



## గొల్లపల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కేటీఆర్



రాజన్న సిరిసిల్ల, నేటిధాత్రి:

గొల్లపల్లిలో రాములోరి కల్యాణానికి హాజరైన కేటీఆర్ శ్రీరామనవమి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం గొల్లప ల్లిలోని హనుమాన్ ఆలయంలో (మూడు గుడులు) నిర్వహించిన సీతారామచంద్రస్వామి కల్యాణ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాములోరి కల్యాణోత్సవాలకు హాజరైన సందర్భంగా కేటీఆర్‌కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.





# గత ఐదేళ్లలో ఏపిలో నమోదైన ఫోక్సో,ఎఫ్.టి.ఎస్.సి.కేసుల వివరాలను తెలియజేయండి..

▸▸ లోక్ సభలో భారత ప్రభుత్వాన్ని కోరిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు....
▸▸ సానుకూలంగా స్పందించిన కేంద్ర చట్టం, న్యాయ శాఖ మంత్రిత్వశాఖ....
▸▸ లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్..



**చిత్తూరు, నేటిధాత్రి:** గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్లో నమోదైన ఫోక్సో,ఎఫ్.టి.ఎస్.సి.కేసుల వివరాలను తెలియజేయాలని భారత ప్రభుత్వాన్ని కోరారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. తాను లేవనెత్తిన ప్రశ్నలకు సానుకూలంగా స్పందించిన కేంద్ర చట్టం,న్యాయ ,మంత్రిత్వశాఖామంత్రి, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ లిఖితపూర్వక సమాధానమిచ్చినట్లు తెలిపారు. ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మార్గనిర్దేశంలో పని చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ హక్కులు, ప్రయోజనాల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఫోక్సో,ఎఫ్.టి.ఎస్.సి.చట్టాలు, వాటి పనితీరుకు సంబంధించిన వివరాలను తెలియజేయాలని భారత ప్రభుత్వాన్ని కోరారు. వాటిలోని ముఖ్యాంశాలను పరిశీలిస్తే... దేశంలో గత ఐదేళ్లలో రాష్ట్రాల వారీగా నమోదైన పోక్సో కేసుల సంఖ్య ఎంత..? పూర్తయిన పోక్సో కేసుల సంఖ్య..? ఎఫ్ టి ఎస్ సి పథకం క్రింద దేశంలో మొత్తం ఎన్ని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులు (ఎఫ్ టి ఎస్ సి) ఏర్పాటు చేయబడ్డాయి, ప్రస్తుతం ఎన్ని కోర్టులు పనిచేస్తున్నాయి..? ఎఫ్ టి ఎస్ సి పథకం క్రింద ప్రారంభం నుండి రాష్ట్రాల వారీగా కేటాయించిన, విడుదల చేసిన వినియోగించిన నిధుల వివరాలు? ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేసిన ఎఫ్ టి ఎస్ సి ల వివరాలు, గత ఐదేళ్లలో ప్రతి ఎఫ్ టి ఎస్ సి కి విడుదల చేసిన నిధుల మొత్తం, ప్రతి కోర్టు పూర్తి చేసిన పోక్సో కేసుల సంఖ్య ఎంత ..? అన్న అంశాలకు సంబంధించిన వివరాలను తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా తక్షణం స్పందించిన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్. లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.న్యాయస్థానాలం అందజేసిన సమాచారం ప్రకారం, 2026 జనవరి నాటికి,29రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో 774 ఎఫ్ టి ఎస్ సి లు, 398 ఎక్స్క్లూజివ్ పోక్సో (ఇ–పోక్సో) కోర్టులు పనిచేస్తున్నాయని తెలియజేశారు. ఎఫ్ టి ఎస్ సి స్కీమ్ క్రింద ఎక్స్క్లూజివ్ పోక్సో కోర్టులతో సహా ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులు (ఎఫ్ టి ఎస్ సి) లు నమోదు చేసిన, పూర్తి చేసిన కేసుల సంఖ్య– 11,790 5,725.. గా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2023 నుండి ఎక్స్క్లూజివ్ పోక్సో కోర్టులు నమోదు చేసిన, పూర్తి చేసిన పోక్సో కేసుల సంఖ్య–2023 2,263 2,360 2024 1,419 2,138 2025 2,159 2,701 2026 (31.01.2026 నాటికి) 98 215 గా నమోదైనట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్..,లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో వివరించినట్లు చెప్పారు.ఎఫ్ టి ఎస్ సి పథకం క్రింద నిధులు కేంద్ర ప్రాయోజిత పథకం (కేంద్ర వాటా,రాష్ట్ర వాటా, 60:40, 90:10) ప్రకారం విడుదల చేయబడతాయని వివరించారు. ప్రతి ఎఫ్ టి ఎస్ సి కు ఒక న్యాయ అధికారి , 7మంది సహాయక సిబ్బంది జీతాలకు రోజువారీ ఖర్చులకు ఫ్లెక్సీ గ్రాంట్కు ఈ నిధులు ఉపయోగపడతాయన్నారు. రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఖర్చుల ప్రకటనలు అందిన తర్వాత నిధులు తిరిగి చెల్లిస్తారని ఎంపీ దగ్గుమళ్ళ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో, కేటాయించిన ?200.00 కోట్ల బడ్జెట్ను రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు పూర్తిగా వినియోగించినట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 16 ఎక్స్క్లూజివ్ పోక్సో కోర్టులు పథకం క్రింద పనిచేస్తున్నాయని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.,పథకం మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రం ఖర్చుల ప్రకటనలు సమర్పించనందున, పథకం ప్రారంభం నుండి ఆంధ్రప్రదేశ్కు ?1.80 కోట్ల మొత్తం విడుదల చేసినట్లు పేర్కొన్నారు. పథకం రీయింబర్స్మెంట్ ప్రాతిపదికన పనిచేస్తుందనీ, ఖర్చుల ప్రకటనలు అందిన తర్వాతే నిధులు విడుదల చేస్తారని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నుంచి అందిన సమాచారం ప్రకారం, పథకం ప్రారంభం నుంచి మొత్తం 9,137 పోక్సో కేసులు పూర్తి చేసినట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్..,లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో వివరించినట్లు వివరించారు...

# భద్రకాళి దేవస్థానంలో ఘనంగా ప్రసాద వితరణ

**హన్మకొండ, నేటిధాత్రి:**



చైత్ర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం శ్రీ భద్రకాళి దేవస్థానం నందు "భద్రకాళి అమ్మవారి సేవకులు" గ్రూప్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు గ్రూప్ సభ్యులు స్వయంగా ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, క్రమశిక్షణతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భద్రకాళి అమ్మవారి సేవకుల గ్రూప్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ భక్తిని చాటుకున్నారు. స్థానిక భక్తులు సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన యువతను మరియు సభ్యులను అభినందించారు.

# మోడీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ల అమలుకు నిరసనగా గో బ్యాక్ గో బ్యాక్




▸▸ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ నాయకుల డిమాండ్
▸▸ మర్చి 30 న జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు

**గుండాల, నేటిధాత్రి:** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా శుక్రవారం గుండాల మండలం కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద పార్టీ ఆఫీస్ లో టియుసిఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో టి యు సి ఐ జిల్లా నాయకులు కొమరం శాంతయ్య మాట్లాడుతూ పరిశుద్ధ కార్మికుల సమస్యలపై మధ్యాహ్న భోజన కార్మికుల ఆశా వర్కర్ల అంగన్వాడీ టీచర్స్ సమస్యలపై నిరంతర ఉద్యమాలు టి యు సి ఐ నిర్వహిస్తుందని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను,కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తే టి యు సి ఐ అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఐక్య ఉద్యమాలకు ప్రతినభూను తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.జరుగుతున్న శాసనసభలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక సంబంధాల,వేతన, సామాజిక భద్రత,వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల ఈ నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు తీవ్రమైన నష్టదాయకమన్నారు. ప్రతులను తగలబెట్టాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్మికులు నిరసన తెలియజేయడానికి ఈనెల 30న జిల్లా సెంటర్ కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు యనగంటి రమేష్,దుగ్గి రాంబాబు, కోడూరి జగన్,మాచర్ల కోటి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈత కొట్టడం ప్రాణాలకు ముప్పు.



పిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్సై.

**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండలం లో వున్నా ప్రమాదకరమైన వ్యవసాయ బావుల్లో ఈత కొట్టడం ప్రాణాలకు ముప్పు అని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని చిట్యాల ఎస్.ఐ. పోచంపల్లి సతీష్ హెచ్చరించారు.లి?ఎస్.ఐ. ఆదేశాల మేరకు చిట్యాల పోలీస్ కానిస్టేబుల్ సందీప్, శుక్రవారం క్షేత్రస్థాయిలో బావుల వద్ద ఈత కొడుతున్న విద్యార్థులను కలిసి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: 1. బావుల్లో లోతు తెలియకుండా దిగడం, నీటిలో నాచు లేదా బురద ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. 2.తల్లిదండ్రులకు తెలియకుండా బావుల వద్దకు రావడం సరికాదని, ప్రాణాల కంటే వినోదం ముఖ్యం కాదని హితవు పలికారు. 3.వేసవి కాలం దృష్ట్యా విద్యార్థులు ఇటువంటి ప్రమాదకర ప్రదేశాలకు వెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు.

# పటాన్చెరులో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం..



▸▸ పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు... ▸▸ భారీ సంఖ్యలో భక్తులు హాజరు.... ▸▸ నియోజకవర్గంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడి..్డ



**పాటన్చేరు, నేటిధాత్రి:** శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రఖ్యాత శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో భక్తుల హర్షధ్వానాల మధ్య, మంగళ వాయిద్యాల నాదంతో, పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య అభిజిత్ లగ్నంలో శుక్రవారం మధ్యాహ్నం శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం కన్నుల పండుగగా సాగింది. శుక్రవారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి దంపతులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి మేళతాళాల మధ్య తమ స్వగృహం నుండి వేడుకగా బయలుదేరి స్వామి వార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో అర్చకులు సాంప్రదాయబద్ధంగా కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వేల సంఖ్యలో భక్తులు కల్యాణాన్ని వీక్షించేందుకు తరలివచ్చారు. ఆలయం అందంగా పుష్పాలతో అలంకరించబడగా, ఆధ్యాత్మిక వాతావరణం మరింత పులకరించింది.ఎమ్మెల్యే జిఎంఆర్ సూచనలకు అనుగుణంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు పూర్తి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. పటాన్చెరు పట్టణం మొత్తాన్ని విద్యుత్ దీపాలతో, సీతారాముల చిత్రాలతో, పుష్పాల అలంకరణలతో ఆధ్యాత్మిక వైభవాన్ని సృష్టించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం పటాన్చెరు డివిజన్ పరిధిలోని బండలగూడ, పంచముఖి హనుమాన్, శ్రీ రామ్ నగర్, శాంతినగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయాలలో ఏర్పాటుచేసిన సీతారాముల కళ్యాణ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయా దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కనుల పండువగా శ్రీరామనవమి వేడుకలు



**కేసముద్రం, నేటిధాత్రి:** మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్లో కనులపండువగా శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో రామాలయాల్లో సీతారాముల కళ్యాణోత్సవాన్ని పురోహితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవంలో స్థానిక కౌన్సిలర్ కనుకుల సుభద్రా రాంబాబు పీటలపై కూర్చొని కళ్యాణ మహోత్సవం జరిపించడం జరిగింది. వారితోపాటు స్థానిక కౌన్సిలర్లు వేముల భారతి, వల్లందాస్ ఉమా,



రావుల వినయ్ రెడ్డి, మేకల శారద, ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. వేకువజామునే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. అభిజిత్ లగ్నంలో జరిగిన కళ్యాణాన్ని తిలకించి స్వామివారి ముత్యాల తలంబ్రాలను దర్శించుకున్నారు. భక్తులకు పానకం, వడపప్పు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.శోభాయాత్ర సాయంత్రం వీధుల్లో నిర్వహించిన స్వామివారి శోభాయాత్ర భక్తుల జయజయధ్వానాల మధ్య కోలాహలంగా సాగింది.జై శ్రీరామ్ నినాదాలతో కేసముద్రం పురవీధులు మారుమోగాయి.

**వేడుకల విశేషాలు:** శాస్త్రోక్త కళ్యాణం: స్థానిక పురాతన రామాలయంలో అర్చకులు వేదమంత్రాల సాక్షిగా సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ముత్యాల తలంబ్రాలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళా భక్తులు గ్రామ ప్రజలు భారీగా తరలివచ్చి సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.

# శ్రీరామనవమి శుభ సందర్భంగా వృద్ధులకు దోతులు(పంచలు) పంపిణీ

▸▸ ఎల్తూరి సాయికుమార్.... ▸▸ స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు.

**హన్మకొండ, నేటిధాత్రి:**



స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులుఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ హనుమకొండ నగరంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు ధోతులు(పంచలు), పండ్లు పంపిణీ చేయడం జరిగింది. పండగ సందర్భంగా వృద్ధుల ముఖంలో చిరునవ్వు చిగురించేలా వారికి ఈరోజు పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ మాధ్యమాల్లో సేవలు అందించడం జరిగింది. వృద్ధులు బయటకు వచ్చి పండుగను సంతోషంగా జరుపుకోలేని పరిస్థితి ఉంది కాబట్టి వారికి ఒక చిన్న సహాయాన్ని అందించడం జరిగింది. స్వేరోస్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ రిటైర్డ్ గారి సూచన సలహాల మేరకు పనిచేస్తున్న స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే...



▸▸ రైతులు జొన్నలు పూర్తిగా ఎండిన తర్వాతే మార్కెట్ కు తీసుకురావాలి... మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి.

**కేసముద్రం, నేటిధాత్రి:**

శనివారం కేసముద్రం పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నందు మొక్కజొన్నలకొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కజొన్న విక్రయించే రైతులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తూ విక్రయాలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు, మొక్కజొన్న చివరి గింజ వరకు ప్రభుత్వం గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తుంది రైతులు ఎవ్వరు గానీ అధైర్య పడవద్దని మీయొక్క పంటను దళారుల చేతికి పంపించొద్దని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ ప్రజా ప్రభుత్వం ,రైతన్నలకు ఎప్పుడు అండదండగా వారి వెన్నంటే నిలుస్తుంది అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి , మున్సిపల్ చైర్మన్ బానోత్ సునీత వెంకన్న నాయక్ , వైస్ చైర్మన్ అల్లం రమా నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, అంబటి మహేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ నీలం దుర్గేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దస్రు నాయక్, కౌన్సిలర్ తరాల వీరేష్ యాదవ్, బండారి వెంకన్న, మధుగిరి సాంబయ్య ,రడం శ్రీనివాస్ లు వార్డుల ప్రస్తుత కౌన్సిలర్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు , మహిళా మణులు ,సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా శ్రీరామయణ దివ్య కథ పారాయణం.

**శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి.**



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ సాంబమూర్తి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం ఎంతో వైభవంగా నిర్వహించారు ఒకరోజు ముందుగానే ఆలయాన్ని విద్యుకాంతలతో ముస్తాబు చేసి తోరణాలతో పూలతో అలంకరించి సీతారాముల కల్యాణానికి ప్రత్యేక హోదా చేసిన మొగుళ్లపల్లి సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ ఏర్పాటు చేశారు సీతా అసమ్మేతుడైన శ్రీరామచంద్రుని ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా ఆలయమునకు తీసుకోవచ్చారు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో భాజ భజంత్రీల వేద మంత్రాల మధ్య తలంబ్రాలతో సీతా కళ్యాణాన్ని ఎంతగానో గొప్పగానిర్వహించారు అయ్యగారు శ్రీ భైరవపట్ల వెంకటేశ్వర్ శర్మ శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆలయాల అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేసి ఈ సందర్భంగా మాట్లాడారు. సీతారాముల కంటే ఆదర్శ దంపతులు ఈ విశ్వంలో ఎవరు లేరని, రాముడు చూపిన బాటలో మనమంతా నడవాలని, రాముడి జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. తల్లిదండ్రులను, భార్యను, కుటుంబ సభ్యులను ఎలా ప్రేమించాలో శ్రీరామచంద్రుడు చూపించాడని, శ్రీరామరాజ్యం స్థాపించి రాముడు ఒక రాజ్యాన్ని ఎలా పరిపాలించాలో చూపించాడని తెలిపారు. ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపి, మానవ జన్మ కున్న విశిష్టతను ఆవిష్కరించిన రాముడు రామాయణ నాయకుడని కొనియాడారు. సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**14వ వార్డు కౌన్సిలర్ మాకోటి శ్వేత ప్రభాకర్**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** మున్సిపల్ పరిధిలోని జంగేడు 14 అవార్డులో కౌన్సిలర్ మాకోటి శ్వేతా ప్రభాకరు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలకు హాజరు కావడం చాలా సంతోషంగా ఉంది శ్రీరాముని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు. స్థానిక హనుమాన్ మందిరం నుంచి పట్టు వస్త్రాలతో శోభాయాత్ర నిర్వహించారు. వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, సేవా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. నిర్వాహకులు ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎస్ఆర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ టెంపుల్ వద్ద శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు అనంతరం మాట్లాడుతూ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది ఇలాగే స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై భూపాలపల్లి మున్సిపాలిటీ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను ప్రజలకు ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు సుఖసంతోషాలు ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అన్నారు అనంతరం ఆలయం వద్ద అన్నదాన కమిటీ అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాసు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవాన్ 3వార్డు కౌన్సిలర్ అరుణ్ రావు 30 వ వార్డు కౌన్సిలర్ బొడ్డు అశోక్ ఆలయ అర్చకులు ఆలయ కమిటీ అన్నదాన కమిటీ భక్తులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే బంధువు అక్షర స్కూల్ అనుమతులు రద్దు చేయాలి

**టిఆర్ఎస్ నేతలు డిమాండ్**



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో అక్షర స్కూల్ యజమాని రాజ వర్ధన్ రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి బంధువు స్కూల్ అనుమతులు రద్దు చేయాలని టిఆర్ఎస్ నేతలు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సిపిఎం పుట్ట ఆంజనేయులు టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ పలస రమేష్ గౌడ్ మైనారిటీ నేత షేక్ జాంగిర్ విలేకరులతో మాట్లాడుతూ అక్షర స్కూల్ యజమాన్యం మైనారిటీ బాలికపై లైంగిక వ్యవహారంపై టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు టిఆర్ఎస్ నేతలు మైనారిటీ బాలిక లైంగిక రేపు గురించి స్కూల్ యజమాన్యాన్ని ప్రశ్నించినందుకు టిఆర్ఎస్ నేతలు నందిమల్ల అశోక్ వృద్ధుడు మెకానిక్ శ్రీను ఇతర కార్యకర్తలపై అక్రమ కేసులు ఎమ్మెల్యే మెగా రెడ్డి మద్దతు తీసుకొని అక్షర స్కూల్ యజమాని కేసులో ఇరికించారని వారు పేర్కొన్నారు స్కూలులో ఆవేశం తో టిఆర్ఎస్ కార్యకర్తలు కొంత ఆగ్రహం వ్యక్తం చేశారని ఎలాంటి దాడులు చేయలేదని వారు పేర్కొన్నారు మైనారిటీ ముస్లిం వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి కి ఓట్లు వేశారని చెప్పారు ముస్లిం మైనారిటీ కాంగ్రెస్ కార్యకర్తలు మైనారిటీ బాలిక చిన్నారి లైంగిక దాడీ స్కూల్ యజమాని రాజ వర్ధన్ రెడ్డి స్కూల్ అనుమతులు రద్దు చేయించాలని కాంగ్రెస్ కార్యకర్తలలు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డికి ఒత్తిడి చేయించాలని షేక్ జాంగిర్ డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ నేత చందర్ పై ఎలాంటి కేసు లేకుండా పోలీసులు తప్పించారని వారు పేర్కొన్నారు స్కూల్ యజమాన్యం కేసును తప్పు పుచ్చుకోవడానికి బేరసారాలతో నాలుగు రోజుల తర్వాత తెలిసిందని తెలిపారు గట్టు యాదవ్ మాట్లాడుతూ అక్షర స్కూల్ అనుమతి రద్దుచేసి చేయాలని అన్నారు వనపర్తి జిల్లా మహిళా సంఘాలు ప్రజలు ఖండించాలని అన్నారు కోర్టు ధిక్కరణకు పోలీసులు పాల్పడ్డారని పోలీసులపై త్వరలో మంత్రి నిరంజన్ రెడ్డి అనుమతి తీసుకొని తెలంగాణ రాష్ట్ర డి జి పి కి ఫిర్యాదు చేస్తామని గట్టు యాదవ్ చెప్పారు హేమంత్ మాట్లాడుతూ అక్షర స్కూల్ యజమాన్యం కలెక్టర్ ఆదర్శ సురభి డీఈవో విద్యాశాఖ ఉన్నతాధికారుల ఫిర్యాదు చేస్తామని చెప్పారు వనపర్తి లో భవిష్యత్తులో ప్రైవేటు స్కూళ్లలో ఇలాంటి సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని అదేవిధంగా సీసీ ఫుటేజ్ ల ఆధారాలతో కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు ఈ విలేకరుల సమావేశంలో జిల్లా టిఆర్ఎస్ మీడియా సెల్ ఇంచార్జ్ నందిమల్ల అశోక్ మైనార్టీ నేతలు సిపిఎం పుట్ట ఆంజనేయులు టిఆర్ఎస్ నేతలు తదితరులుపాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ...



**జహీరాబాద్, నేటిధాత్రి:** కోహీర్ మండలంలోని దిగ్వాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గ్రామపెద్దలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పి.రాంలింగారెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్దిదారులకు కొలతలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం విడతల వారీగా రూ.5 లక్షలు లబ్దిదారుల అకౌంట్లలో జమచేస్తుందని అన్నారు. ఇండ్లు మంజూరు అయిన లబ్దిదారులు ఇండ్ల నిర్మాణం పనులను ప్రారంభించాలని కోరారు. ప్రతి పేదవారికి సొంత ఇంటి కల నెరవేర్చడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని ఆయన అన్నారు. లబ్ధిదారులకు మంజూరైన పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవస్థానం టెండర్లను రద్దు చేయాలి



**సిండికేట్ గా మారి తక్కువ మొత్తంలో దక్కించుకున్నారని పాపట్ల నరహరి ఆరోపణ**

**యాదగిరిగుట్ట, నేటిధాత్రి;** యాదగిరిగుట్ట దేవస్థానంలో ఇటీవల నిర్వహించిన ఓ టెండర్ దేవస్థానానికి తీవ్ర నష్టం జరిగేలా ఉందని తక్షణమే ఈ టెండర్ను రద్దు చేయాలని కోరుతూ బిఆర్ఎస్ యాదగిరిగుట్ట పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి ఆధ్వర్యంలో శుక్రవారం యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భవాని శంకర్ కు వినతి పత్రం అందజేశారు. కొండ కింద లక్ష్మీ పుష్కరిణి వద్ద 9, 10 నెంబర్లు గల దుకాణాలలో కూల్డ్రింక్స్ ఐస్ క్రీమ్స్ బనియన్స్ టవల్స్ విక్రయించేందుకు



ఇటీవల నిర్వహించిన టెండర్ను టెండర్దారులు సిండికేట్ గా మారి తక్కువ మొత్తంలో దక్కించుకున్నారని పాపట్ల నరహరి ఆరోపించారు. దీనివల్ల గతంలో కంటే దేవస్థానానికి తక్కువ ఆదాయం వచ్చి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. దీనిపై విచారణ జరిపి ఆ టెండర్ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు. ఈ మేరకు దేవస్థానం ఈవో భవాని శంకర్కు వినతి పత్రం సమర్పించగా ఆయన దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణం



**కార్పొరేటర్ బండారి సుధాకర్**

**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** నస్పూర్ మండలం సంగమల్లయ్య పల్లెలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని 29వ కార్పొరేటర్ బండారి సుధాకర్ ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణం ఎంతో అంగరంగ వైభవంగా వేదమంత్రాల మధ్య జరుపుకొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో కళ్యాణ వేడుకను కనులారా ఆలకించి తిలకించారు. దేవాలయాన్ని అన్ని హంగులతో ముస్తాబు చేయించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాముల కళ్యాణం ప్రతి సంవత్సరం కనుల పండగల భక్తిశ్రద్ధలతో ఎంతో ఘనంగా జరుపు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజలు ఎంతో సహాయ పడ్డారని కార్పొరేటర్ బండారి సుధాకర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# సంగం మల్లయ్య పల్లెలో ఘనంగా సీతారాముల కళ్యాణం

**కార్పొరేటర్ బండారి సుధాకర్**



**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** సంగం మల్లయ్య పల్లెలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని 29వ కార్పొరేటర్ బండారి సుధాకర్ ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణం ఎంతో అంగరంగ వైభవంగా భక్తులు జరుపుకున్నారు. శ్రీరాముడు ఏక ప్రతిజ్ఞ వ్రతుడిగా సీతమ్మ పట్ల ఎంతో ప్రేమ చూపించిన రాజ భోగాలను వదిలి రాముడి వెంట నడిచిన సీతమ్మ అనుబంధం ఎంతటి కష్టమైనా ఎదురైనా కేవలం ఒ కత మాత్రమే కాదు బలమైన ప్రసాదంగా భావించిన సీతమ్మ. అందుకే ఈ సీతారాముల కళ్యాణం ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా జరుపుకునే పండుగ అని అన్నారు. భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో కళ్యాణ వేడుకను కనులారా ఆలకించి తిలకించారు. కళ్యాణ మహోత్సవానికి కృషిచేసిన 29వ కార్పొరేటర్ బండారి సుధాకర్ కి భక్తులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ మందిరాన్ని అన్ని హంగులతో ముస్తాబు చేయించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాముల కళ్యాణం ప్రతి సంవత్సరం కనుల పండగల భక్తిశ్రద్ధలతో ఎంతో ఘనంగా జరుపు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డు సభ్యులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజలు ఎంతో సహాయ పడ్డారని కార్పొరేటర్ బండారి సుధాకర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



**వనపర్తి, నేటిధాత్రి;** వనపర్తి జిల్లా కేంద్రం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణం ప్రత్యేక పూజలు నిర్వహించామని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చురాం ఒక ప్రకటనలో తెలిపారు కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు భక్తులకు తీర్థప్రసాదాలు అన్న ప్రసాదం ఏర్పాటు చేశామని చెప్పారు ఆర్యవైశ్యులు ఏపూరి శ్రీనివాస్ వై వెంకటేష్ యువజన సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేష్ మహిళా సంఘం అధ్యక్షురాలు పిన్నం వసంత నరేందర్ న్యాయవాది ధారా వెంకటేష్ దంపతులు ఆకుతోట రాఘవేంద్ర కోట్ర రామకృష్ణ ఆకు తోట దేవా రాజు ఆర్యవైశ్య సహాయని నిధి వైస్ చైర్మన్ కొండూరు మంజుల ఆలయ మేనేజర్ రాములు శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ ఎలిశెట్టి వెంకటేష్ పంపు చందు సేవలు అందించారు

# వడ్డెర సంఘాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం: మంత్రి సవిత**

**అమరావతి, నేటిధాత్రి:** నూతన వడ్డెర సొసైటీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి సవిత తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. వడ్డెర్లకు ఇచ్చిన హామీలను మంత్రి నారా లోకేశ్ నిలబెట్టుకున్నారని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం వడ్డెర్ల సంక్షేమమని, వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మైనింగ్ లీజుల్లో వడ్డెర సొసైటీలకు 15 శాతం కేటాయింపు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే సీనరేజీపై 50 శాతం మినహాయింపు కల్పించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర పండుగగా వడ్డె ఓబన్న జయంతి నిర్వహిస్తున్నట్లు మంత్రి సవిత పేర్కొన్నారు. మైనింగ్ లీజుల్లో రిజర్వేషన్లు, సీనరేజీ మినహాయింపు నిర్ణయాలపై వడ్డెర కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితకు వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వరరావు, డైరెక్టర్లు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ చిత్రపటాలకు వడ్డెర్లు పాలాభిషేకం చేశారు.

# మార్చి 30న సీఎం పదవికి నితీశ్ రాజీనామా

**రాజ్యసభ ఎన్నికతో రాజ్యాంగపరమైన మార్పులకు రంగం**

**పాట్నా, నేటిధాత్రి:** బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మార్చి 30న సీఎం పదవికి రాజీనామా చేసే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అలాగే ఎమ్మెల్సీ పదవికి కూడా ఆయన రాజీనామా చేయనున్నట్లు సమాచారం. ఈ నెల 16న నితీశ్ కుమార్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. రాజ్యాంగ ప్రకారం ఒక వ్యక్తి ఒకేసారి రెండు సభల్లో సభ్యత్వం కొనసాగించరాదు. అందువల్ల 14 రోజుల్లోపు ఒక పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం బిహార్ శాసనసభ, శాసన మండలికి మార్చి 29 వరకు విరామం ఇవ్వగా, ఉభయసభలు మార్చి 30న మళ్లీ సమావేశమవుతాయి. అదే రోజు ఎమ్మెల్సీ పదవికి నితీశ్ రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, జేడీయూ అధ్యక్ష పదవికి కూడా నితీశ్ కుమార్ ఈ నెల 24న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు 2023 డిసెంబర్‌లో లలన్ సింగ్ రాజీనామా చేసిన తర్వాత ఆ బాధ్యతలను ఆయన నిర్వహిస్తున్నారు. కేంద్రంలో ఆయనకు కీలక మంత్రి పదవి లభించే అవకాశముందని, ఈ పరిణామాలన్నీ అదే దిశగా సాగుతున్నాయన్న ప్రచారం కొనసాగుతోంది.

# గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో భారీ చమురు తెట్టు

**600 కి.మీ మేర వ్యాపించి సముద్ర జీవ వైవిధ్యానికి ముప్పు**

**మెక్సికో, నేటిధాత్రి:** గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో సుమారు 600 కిలోమీటర్ల మేర భారీ స్థాయిలో చమురు తెట్టు ఏర్పడటం ఆందోళన కలిగిస్తోంది. ఈ చమురు కాలుష్యం సముద్ర జీవ వైవిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని మెక్సికో అధికారులు వెల్లడించారు. రెండు సహజ చమురు ఊటలు, అలాగే సముద్రంలో ఒక చమురు నౌక బోల్తాపడటం వల్ల ఈ ముప్పు సంభవించినట్లు తెలిపారు. కొన్ని నెలల క్రితం భారీ వర్షాలు, వరదల కారణంగా మెక్సికోలోని వెరాక్రూజ్ ప్రాంతంలో సహజ చమురు పైప్‌లైన్ దెబ్బతింది. దాంతో లీకైన చమురు నదుల ద్వారా సముద్రంలోకి చేరి, సుమారు 200 కిలోమీటర్ల తీరప్రాంతాన్ని దాటి 600 కిలోమీటర్ల మేర వ్యాపించింది. ఇంకా కాంపెచే బేలోని మరో సహజ చమురు ఊట నిరంతరం లీక్ అవుతుండటంతో కాలుష్యం మరింత పెరిగింది. మూడు నెలల క్రితం సముద్రంలో మునిగిపోయిన చమురు నౌక కూడా పరిస్థితిని విషమం చేసింది. ఈ ఘటనల వల్ల చేపలు, సముద్ర తాబేళ్లు వంటి వందలాది జలచరాలు ప్రాణాలు కోల్పోతున్నాయి. అలాగే ప్రకృతి సంరక్షణ ప్రాంతాలు, బయోస్ఫియర్ రిజర్వులు, జాతీయ పార్కులు కూడా తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ప్రస్తుతం కాలుష్యాన్ని నియంత్రించేందుకు శుభ్రపరిచే చర్యలు కొనసాగుతున్నాయి.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** మున్సిపాలిటీ పరిధిలోని మంజూరునగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే, ఆలయ ధర్మకర్త గండ్ర వెంకట రమణా రెడ్డి జ్యోతి స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, కళ్యాణ తలంబ్రాలు పంపిణీ చేయడంతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.

# శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి..

▸▸రాముడు చూపిన బాటలో మనమంతా నడవాలి...


▸▸కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి..

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** శ్రీరాముడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కార్మిక మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, సరోజ దంపతులు క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దెరాగడి అభయాంజనేయ స్వామి





ఆలయంలో,కొత్త తిమ్మాపూర్, పాత తిమ్మాపూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో, క్యాతన్ పల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో, రామకృష్ణాపూర్ పట్టణంలోని ఏ జోన్ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. మంత్రి దంపతులకు ఆయా ఆలయాల అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడారు. సీతారాముల కంటే ఆదర్శ దంపతులు ఈ విశ్వంలో ఎవరు లేరని, రాముడు చూపిన బాటలో మనమంతా నడవాలని, రాముడి జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. తల్లిదండ్రులను, భార్యను, కుటుంబ సభ్యులను ఎలా ప్రేమించాలో శ్రీరామచంద్రుడు చూపించాడని, శ్రీరామరాజ్యం స్థాపించి రాముడు ఒక రాజ్యాన్ని ఎలా పరిపాలించాలో



చూపించాడని తెలిపారు. ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపి, మానవ జన్మ కున్న విశిష్టతను ఆవిష్కరించిన రాముడు రామాయణ నాయకుడని కొనియాడారు. సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, యూత్ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణ ఉత్సవంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో సాయి నగర్ కాలనీ రామాలయ లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ ఉత్సవంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మాజీ రాజకీయ కార్యదర్శి కలకొండ రమేష్ చంద్ర కళ్యాణోత్సవం సందర్భంగా వనపర్తి లో దేవాలయాలకు తన సొంత ఖర్చుతో ముత్యాలు సమర్పించారు రామాలయం దగ్గర మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి శ్రీరామనవమి సందర్భంగా ముత్యాలు ఇచ్చారు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డికి శ్రీ రామనవమి వనపర్తి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు కళ్యాణోత్సవంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి



శ్రీధర్ చవ్వ పందరయ్య మారం బాలేశ్వరయ్య టిఆర్ఎస్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ప్రేమ్ నాథ్ రెడ్డి కల్వజు విశ్వనాథం పెండం రవికుమార్ అవోప పట్టణ అధ్యక్షులు కలకొండ శ్రీనివాసులు కలకొండ కిషోర్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు రామాలయం దగ్గర టౌన్ పోలీస్ ఎస్ఐ హరి ప్రసాద్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు

# సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ వినోద బాలరాజ్

**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలం గ్రామంలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ వినోద బాలరాజ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలోని మసీదు ముందు నుండి ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా



పరిష్కరించి, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం మమతా అనిల్ పటేల్ బొగ్గుల గాల్లప్ప పటేల్ శ్రీను పటేల్ ప్రకాష్ సింగ్ సంజు సింగ్ ఉల్లాస్ కొమారి గోపాల్ షైక్ రబ్బానీ ఫయస్ అమీర్ గఫార్ ఏసప్ప ప్రవీణ్ కుమార్ జంగిలి విశ్వనాథం తేజమ్మ తదితరులు పాల్గొన్నారు,

# పిల్లలకు విద్యా సామగ్రిలో భాగంగా పలకలను పంపిణీ

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్,లోని 25వ వార్డులో, కౌన్సిలర్ ముహమ్మద్ జాకిర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో మాట్లాడారు. ఈ సందర్భంగా, వారి ప్రాథమిక విద్యను ప్రోత్సహించేందుకు కౌన్సిలర్ ముహమ్మద్ జాకిర్ 25 మంది పిల్లలకు ఫలకాలను పంపిణీ చేశారు. ఈ పర్యటన సందర్భంగా, కౌన్సిలర్ అంగన్‌వాడీ కేంద్రం యొక్క మొత్తం పరిస్థితిని మరియు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ



అధ్యాపకులు సిబ్బంది కూడా పాల్గొన్నారు, అదే సమయంలో పిల్లల మెరుగైన సంరక్షణ మరియు పోషణకు సంబంధించి తల్లులకు ఉపయోగకరమైన సమాచారం అందించబడింది. కౌన్సిలర్ ముహమ్మద్ జాకిర్‌తో పాటు ముహమ్మద్ సలీం మరియు ముహమ్మద్ జావేద్ కూడా ఉన్నారు.

# పిప్పడపల్లి గ్రామంలో హత్యాయత్నం ఘటన నలుగురిపై కేసు నమోదు.

**జహీరాబాద్, నేటిధాత్రి:** తేదీ: 25.03.2026: నారాయణఖేడ్ పరిధిలోని పిప్పడపల్లి గ్రామంలో హత్యాయత్నం ఘటన జరిగింది. గ్రామ నివాసి అయిన మామిడిగి సుధాకర్ అందించిన వివరాల ప్రకారం, అతను మెద్చల్ ప్రాంతంలో చకాలి రమేష్‌తో కలిసి డ్రైవర్‌గా పనిచేస్తుండగా, తాను ఉద్యోగం మానేస్తానని సుధాకర్ చెప్పడంతో వారిద్దరి మధ్య గొడవ జరిగింది. ఆ తర్వాత, సుధాకర్ తన



గ్రామానికి తిరిగి వచ్చాడు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, రమేష్ 25వ తేదీ సాయంత్రం 7:15 గంటల ప్రాంతంలో సుధాకర్‌కు ఫోన్ చేసి, అతడిని తిట్టి, బెదిరించాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే, హస్నాబాద్ అంజి, చకాలి అంజి, బుటుపల్లి యాదగిరి మరియు చకాలి రమేష్ అనే నలుగురు వ్యక్తులు రెండు బైక్‌లపై సుధాకర్ ఇంటికి వచ్చి, గొడవకు దిగి, అతని కులం పేరుతో దూషించారు. సుధాకర్‌పై దాడి జరుగుతుండగా, జోక్యం చేసుకోవడానికి వచ్చిన అతని అన్న మామిడిగి శ్రీనివాస్ గొంతును అంజి బ్లేడుతో కోయడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. ఘటనా స్థలానికి చేరుకున్న గ్రామస్తులు వెంటనే గొడవను ఆపారు, గాయపడిన శ్రీనివాస్‌ను జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి అందిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జహీరాబాద్ డీఎస్పీ పరిస్థితిని సమీక్షించడానికి సంఘటనా స్థలాన్ని సందర్శించారు,

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం.

▸▸శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి.

▸▸ఎమ్మెల్యే గడ్డం వినోద్.

**బెల్లంపల్లి, నేటిధాత్రి:** బెల్లంపల్లి నియోజకవర్గం శ్రీరాముడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ దంపతులు కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే దంపతులకు ఆలయాల అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సీతారాముల కంటే ఆదర్శ దంపతులు ఈ విశ్వంలో ఎవరు లేరని, రాముడు చూపిన బాటలో మనమంతా నడవాలని, రాముడి జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. తల్లిదండ్రులను, భార్యను, కుటుంబ సభ్యులను ఎలా ప్రేమించాలో శ్రీరామచంద్రుడు చూపించాడని, శ్రీరామరాజ్యం స్థాపించి రాముడు ఒక రాజ్యాన్ని ఎలా పరిపాలించాలో









చూపించాడని తెలిపారు. ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపి, మానవ జన్మ కున్న విశిష్టతను ఆవిష్కరించిన రాముడు రామాయణ నాయకుడని కొనియాడారు. సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ స్వాతి వైస్ చైర్మన్ నాయకులు, కౌన్సిలర్లు, యూత్ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో వైభవంగా కళ్యాణ మహోత్సవం

▸▸పట్టువస్త్రాలు తలంబ్రాలు సమర్పించిన కుడా చైర్మన్ ఇనగాల

**పరకాల,నేటిధాత్రి:** మల్లక్కపేట గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో ఈరోజు కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ మహోత్సవంలో డీసీసీ అధ్యక్షులు మరియు కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు,



తలంబ్రాలు సమర్పించారు. ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాంత ప్రజల సుఖసంతోషాలు,శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ భక్తుల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,స్థానిక ప్రజాప్రతినిధులు మరియు భక్తులు పాల్గొన్నారు. మహోత్సవం అనంతరం అన్నదానం నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

▸▸చెన్నకేశవ స్వామి దేవాలయంలో వైభవంగా సీతారాముల కళ్యాణం

▸▸హాజరైన మాజీ కౌన్సిలర్ లు

పట్టణంలోని 14వ వార్డులో ఉన్న అతి పురాతన పుణ్యక్షేత్రం శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కళ్యాణ మహోత్సవంలో 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ మరియు 1వ వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు



నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని ప్రాంత ప్రజల శ్రేయస్సు, సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని,భక్తి భావాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,వార్డు ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధ్రువీకరణ పత్రాలూ అవసరం లేదు..!

▸▸కేవీ ప్రిన్సిపాల్ మహేష్

**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం, సంగారెడ్డి జిల్లా.పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ.3, 4, 5 తరగతుల ప్రవేశాలకు సంబంధించి ప్రిన్సిపాల్ మహేష్ జారీ చేసిన ముఖ్యమైన సూచనలు.


నివాస ధృవీకరణ పత్రం అందుబాటులో లేకపోతే, తల్లిదండ్రులు వారి ఆధార్ కార్డు కాపీ, వారి బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ లేదా గ్యాస్ బిల్లును సమర్పించవచ్చు.



ప్రస్తుతం అందుబాటులో లేకపోతే, తల్లిదండ్రులు తమ వివరాలతో ఒక అంగీకార పత్రాన్ని సమర్పించవచ్చు. సీటును ఖరారు చేసిన ఒక నెలలోపు అధికారిక ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలి. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించడమైనది.

# కన్ను గుడ్డు పీకేసిన వీధి కుక్కలు

**యాదాద్రి, నేటిధాత్రి:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి తారక రామ్ నగర్ లో ఘోరం వీధి కుక్కలు చిన్న బాలుడు పై దాడి చేసే కనుగుడ్డు పీకేసిన వైనం, వీధి కుక్కల నియంత్రణలో విఫలమైన మున్సిపల్ అధికారులు. తారకరం నగర్ లో వీధి కుక్కల హల్చల్ చిన్నపిల్లలపై కుక్కలు దాడి కన్ను గుడ్డు ఊడిపడిన






సంఘటన భువనగిరి పట్టణంలో చోటుచేసుకుంది ఒక్కసారి ఉలిక్కిపడ్డ భువనగిరి పట్టణ వాసులు గతంలో బోనగిరి మున్సిపల్ సిబ్బంది అడపా తడక కుక్కల నియంత్రణ పేరిట హడావుడి చేయడం తప్ప చర్యలు తీసుకున్న పాపాన పోలేదు అని పట్టణవాసులు అంటున్నారు ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు మేల్కొని పట్టణ ప్రజలను కాపాడాలని కోరుకుంటున్నారు.

# రిజిస్ట్రేషన్ల శాఖ కీలక నిర్ణయం

**డెస్క్, నేటిధాత్రి:** తెలంగాణ రిజిస్ట్రేషన్ల శాఖ కీలక నిర్ణయం. భూ రిజిస్ట్రేషన్ల పని వేళలు పొడిగింపు. ఈనెల 31తో ముగియనున్న 2025-26 ఆర్థిక సంవత్సరం. ఈ నేపథ్యంలో డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ల రద్దీని దృష్టిలో ఉంచుకుని పని వేళలను పొడిగించిన తెలంగాణ సర్కార్. ఈ నెల 28,30,31 తేదీల్లో పనిచేయనున్న అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు.




# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలం కొల్లూరు గ్రామానికి చెందిన అస్లాం అన్నా గారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 35000 రూపాయలు చెక్కు రావడం జరిగింధి వారి సోదరులు కుత్బోద్దీన్ గారి చెతికి ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ గారి చేతులమీదుగా కొల్లూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డప్పూరు సంగమేష్ మరియు సర్పంచ్ చింతలగట్టు శివరాజ్ సమక్షంలో ఇవ్వటం జరిగింది...ఈ కార్యక్రమములో పెద్దలు సంగ్రామం పాటిల్, సర్పంచులు రాజు స్వామి, నవీన్ పాటిల్,పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సింలు, గోపాల్రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,బస్వరాజ్,ఇస్మాయిల్ తధితరులు పాల్గొన్నారు..

# వైభవంగా సీతారాముల కళ్యాణం



కళ్యాణంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**పరకాల,నేటిధాత్రి:** శ్రీరామ నవమి సందర్భంగా పరకాల పట్టణంలోని రామాలయం ఆలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పట్టణం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాంత ప్రజల సుఖసంతోషాలు,శాంతి, శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి శ్రీరామ నవమి వంటి పర్వదినాలు మన సంస్కృతి,సంప్రదాయాలను కాపాడే మహత్తరమైన సందర్భాలని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ దాసరి బిక్షపతి,సీనియర్ నాయకుడు పోరండ్ల కైలాసం,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
2004-2026

## "నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ....

22th ANNIVERSARY 2004-2025
వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

ఆరోగ్య ధాత్రి

శనివారం

# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం



### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%ూ% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయులు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%ూ% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!



ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సింద్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సింద్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా



హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు

కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**



# సత్తువ పిండి

మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయులు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండి ఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

వాముజి,అవిసె గింజలు

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

